


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 7 పేజీలు





### 100 ఏళ్ళలో రాని భారీ వరద

# కామారెడ్డి జిల్లాలో వచ్చింది

- ప్రజలను సంపూర్ణంగా ఆదుకుంటాం సీఎం రేవంత్ రెడ్డి
- కొడంగల్ తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి 2లో
- వరద వల్ల నష్టపోయిన పంట పొలాలకు నష్టపరిహారం అందిస్తాం.
- కష్టాల్లో ఉన్న ప్రజలకు నాయకులు దగ్గరగా ఉండాలి
- వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

### వరద ప్రభావిత ప్రాంతాల్లో

# ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగరాదు

- సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలి
- నష్ట నివారణ చర్యలు వేగవంతం చేయాలి
- కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం
- వరద సాయక చర్యల్లో అధికారులు చూపుతున్న చొరవను అభినందించారు 2లో
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



### యూరియా ఎరువులను పక్కదారి పట్టిస్తే

# కఠిన చర్యలు

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

యూరియా ఎరువులను పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సిరికొండ మండలం పెద్దవాల్గొట్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వ ర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల పంపిణీ తీరుతెన్నుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంతమంది యూరియా ఎరువులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పలువురు స్థానికులు కలెక్టర్ దృష్టికి తేగా, అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారు లకు సూచించారు. రైతుల ప్రయోజనాల విషయంలో ఎంతమాత్రం రాజీ పడవద్దని, రైతుల అవసరాలకు (మిగతా 2లో)





# గణపయ్యకు ఘనమైన పూజలు

సూర్య ఇందూర్

గణపతి నవరాత్రుల సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన డం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు హిందూ ధర్మ సంస్కృతి, సంప్రదాయాల ఐక్యతే దేశ సమైక్యతకు మూలం అన్నారు అందులో భాగంగానే ఇందూర్ జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుంద ని అన్నారు. బలగంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్‌ల స్ఫూర్తి తో సనాతన హిందూ ధర్మ రక్షణకై యావత్ హిందూ సమాజాన్ని ఒకటి చేయడానికి యువతి, యువకులు చిన్నారులంతా కలిసి భక్తి శ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించడం హిందువులుగా గర్వించ దగ్గ విషయం అన్నారు. హిందువుల ఐక్యత ఈ తొమ్మిది రోజులే కాకుండా భవిష్యత్‌లో హిందూ సమాజానికి, హిందూ ధర్మానికి ఎటువంటి ఆపద వచ్చిన హిందువులంత ఐక్యతతో జాయించాలి అన్నారు. హిందు దేవాలయాలపై హిందూవుల పై జరుగుతున్నా దాడులను హిందువు లంత సంఘటితం అయ్యి (మిగతా 2లో)

### గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన

# బందోబస్తు ఏర్పాట్లు

- పోలీస్ కమిషనర్ వెల్లడి
- శోభయాత్రలో 1300 మంది సిబ్బందితో భారీ ఏర్పాట్లు 2లో
- శోభయాత్ర దారి పొడవున పటిష్టమైన నిఘా వ్యవస్థ
- డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ, 200 సి.సి కెమెరాలతో ఏర్పాట్లు

సూర్య ఇందూర్



# ఆకట్టుకున్న చైతన్య విద్యా నికేతన్ వినాయక నిమజ్జనం

**సూర్య- బిక్కనూర్**

వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య విద్యానికేతన్ హైస్కూల్ ఆవరణలో ప్రతిష్టించిన మట్టి వినాయక విగ్రహాన్ని గురువారం ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు. ఈ సందర్భ ంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భక్తి పాటలతో, దాండియా ఆడుతూ చేసిన నృత్యాలు పట్టణవాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రేణు కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యా బోధనతో పాటు, క్రీడలు దేశ సంప్రదాయ పండుగలను విద్యార్థులకు తెలియజేసే విధంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ప్రతిష్టించిన



మట్టి వినాయకుని 9 రోజులపాటు విశిష్ట పూజలు చేసి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు మట్టి వినాయక విగ్రహాన్ని గురువారం ఘనంగా వీడ్కోలు పలికి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు భక్తి పాటలతో, దాండియా ఆడుతూ చేసిన నృత్యాలు పట్టణవాసులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రేణు కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యా బోధనతో పాటు, క్రీడలు దేశ సంప్రదాయ పండుగలను విద్యార్థులకు తెలియజేసే విధంగా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా ప్రతిష్టించిన మట్టి వినాయకుని 9 రోజులపాటు విశిష్ట పూజలు చేసి నిమజ్జనం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ యాదవ్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు

## యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


**సూర్య- బిక్కనూర్**



వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద ప్రతిష్టించిన వినాయక విగ్రహం వద్ద గురువారం యూత్ క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న చమన్ ప్రాంతంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పెద్దబచ్చగారి నరసింహారెడ్డి, గంగల భూమయ్య, సామల భరత్ కుమార్, తాటిపాముల లింబాద్రి, జనార్దన్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, నర్మాల రామచంద్రం, అందే దయాకర్ రెడ్డి,రాకేష్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## వాణి పదవి విరమణ మహోత్సవం ఘనంగా

**సూర్య నసురుల్లాబాద్**




నసురుల్లాబాద్ మండల కేంద్రంలో ఐసిడిఎస్ గ్రేడ్-1 సూపర్వైజర్ యండమూరి వాణి పదవి విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ సువర్ణ, సిడిపిఓలు సౌభాగ్య, కళావతి, నాగమణి, బీర్కూర్ ఏఎంసీ చైర్మన్ శ్యామల, అంగన్వాడి సూపర్వైజర్లు, టీచర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై ఆమె సేవలను కొనియాడి ఘనంగా సన్మానించారు.యండమూరి వాణి 28 ఏళ్ల క్రితం కేవలం రూ.175 వేతనంతో అంగన్వాడి కార్యకర్తగా సేవలు ప్రారంభించారు. తన క్రమశిక్షణ, నిబద్ధతతో అంగన్వాడి పిల్లలకు పోషకాహారం, గర్భిణీలు, బాలింతలకు ఆహార పంపిణీ, గ్రామీణ ఆరోగ్య కార్యక్రమాలు, విద్యా సదుపాయాల అమలులో విశేష కృషి చేశారు. తన కృషి ఫలితంగా సూపర్వైజర్ హోదాకు ఎదిగి, చివరికి గ్రేడ్-1 సూపర్వైజర్గా పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ "ఒకప్పుడు అంగన్వాడి టీచర్ అంటే చులకనగా చూసేవారు. కానీ నేడు గ్రామీణ స్థాయిలో అంగన్వాడి కార్యకర్తలే ప్రభుత్వ పథకాల అమలులో కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. వారి లేకుండా గ్రామ అభివృద్ధి పనులు జరగని పరిస్థితి వచ్చింది.ఈ వృత్తిలో 28 ఏళ్లు గడిపి, చివరికి సూపర్వైజర్గా రిటైర్మెంట్ పొందడం నాకు గర్వకారణం" అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, తోటీ సూపర్వైజర్లు, కార్యకర్తలు ఆమె అహర్నిశల సేవలను కొనియాడి, వాణి థామస్ దంపతులను అందరూ ఘనంగా సన్మానించి, భవిష్యత్ జీవితానికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోఎల్ కెజీ యూకేజీ తరగతులు ప్రారంభం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం పోచంపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఎల్ కే జి,యూకేజీ తరగతులను గురు వారం ప్రారంభించాడం ప్రధా నోపాధ్యాయుడు నింబగిరి స్వామి తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా చిన్న పిల్లలకు అన్ని రకాల బోధన అందించడానికి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేందర్, పంచాయతీ కార్యదర్శి సమత ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు జంగిలి రంజిత్ ,ఏ రాము, వి.ముక్తేశ్వర్, శ్రీకాంత్,సనం, ఆశ వర్కర్ చిన్నరాజు, మహిళా గ్రామ సంఘం అధ్యక్షురాలు బి రాజమణి, వివో జే మౌనిక, శృతి, లావణ్య ,పద్మ, గ్రామ మహిళలు ఈ కార్యక్రమ ంలో పాల్గొన్నారు.

## లంబాడీల మనోభావాలతో ఆడుకోవద్దు

**- ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు రాథోడ్ విజయ్**

**సూర్య పెద్ద కొడపగ్గల్**



లంబాడి జాతి ప్రజల మనోభావాలు దెబ్బతీసే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆల్ ఇండియా బంజారా సంఘం పెద్దకొడపగ్గల్ మండల అధ్యక్షుడు రాథోడ్ విజయ అన్నారు. మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో పాత్రికేయులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ లేని అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి జాతుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీ సోయం బాపూరావు కాంగ్రెస్ ఎమ్మెల్యే తెలగం వెంకటరావు తమ పనికిమాలిన ప్రయత్నాలను మానుకోవాలని లంబాడి జాతి ప్రజల మనోభావాలను దెబ్బతీసే ప్రయత్నం చేయకూడదని హితవు పలికారు. నిజంగా బంజారా లంబాడా సుగాలి జాతుల ప్రజలపై పార్టీ నాయకులకు ప్రేమ ఉంటే ఎలాంటి చర్యలకు పాల్పడుతున్న నాయకులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. ఇలాంటి కుట్రపూరితమైన చర్యలను మీరు మానుకోకుంటే రాష్ట్రంలో ఉన్న 40 లక్షల మంది లంబడి జాతి వారందరూ ఒక్కటై వీరికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి సవాయి సింగ్, యూత్ అధ్యక్షులు పవన్, కార్యదర్శి నితిన్, ఉపాధ్యక్షులు చరణ్, దుర్గా దాస్ ,నాందేవ్, గణేష్, సంతోష్, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డులు అందజేత

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలంలో ని పడగల్ గ్రామంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డుల కొరకు ఎదురు చూస్తున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లు మంజూరు చేయడం చాలా సంతోషదాయకమైన విషయమని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాన్, కాంగ్రెస్ నాయకులు నల్లరా జు, బొంబాయి గంగాధర్, నరేందర్, వెంకటరమణ, రంజిత్ ,మల్లారెడ్డి, రవి, సాగర్, వేణు, ప్రవీణ్ ,ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యగా మండలంలోని అన్ని గ్రామాలలో వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. మండలంలోని రామేశ్వర్ పల్లి, అయ్యవారిపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాలలో అందుతున్న వైద్య సేవలను ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైద్య శిబిరాలను ఈనెల 15వ తేదీ వరకు కొనసాగుతాయని, ఎవరైనా అనారోగ్య లక్షణాలు ఉంటే వైద్య శిబిరంలో చూపించుకోవాలని, అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ వైద్య సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆయా గ్రామాల ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## డీజే బాక్స్ లను సీజ్ చేసిన పోలీసులు

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని బాగెర్తిపల్లి, అయ్యవారిపల్లి గ్రామాలలో గురువారం వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసు నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్స్ లను ఉపయోగించడంతో ఆయా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డీజే బాక్స్ లను సీజ్ చేసి వాటి యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని అధిక మోతాదులో ధ్వని కాలుష్యానికి కారణమైన డీజే బాక్స్ ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వినాయక మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఉమామహేశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో మహ అన్నదానం కార్యక్రమం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని ఉమా మహేశ్వర (గాండ్ల సంఘం) గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు కోలాటాలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులు గణనాథుడికి పూజలు నిర్వహించి చివరి రోజులో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గణేష్ మండలి కమిటీ అధ్యక్షుడు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి శ్రీకాంత్, లక్ష్మణ్,రమేష్, అశోక్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో లక్ష్మీ గణపతి హోమం ఘనంగా

**సూర్య బాన్సువాడ.**



బాన్సువాడ నియోజకవర్గంకోటగిరి మండల కేంద్రంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వేదపండితులు రాజు మహారాజు సారథ్యంలోని మంత్రోచ్చారణల మధ్య హోమం వైభవంగా జరిగింది.వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షిస్తూ హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల నాయకులు తెల్ల అక్షర రవికుమార్ దంపతులు,మాశెట్టి విట్టల్ దంపతులు,నూకల రమేష్ దంపతులు, పొమ్మడి శివ దంపతులు, మంగల్ శంకర్ దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.హోమం, అన్నదాన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన రవికుమార్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు .కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, ఉత్సవ కమిటీ సభ్యులు అరుణ్ గౌడ్, నాగరాజు, పనింద్ర, సాయి, మనోజ్ గౌడ్, జలంధర్, అభిషేక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ప్రత్యేక భజన కార్యక్రమం

**సూర్య ఇందూర్**

విగ్నేశ్వర నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజామాబాద్ ప్రెస్టేజ్ లో కొనసాగుతున్న వినాయక పూజ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు భజన కార్యక్రమం బుధవారం జరిగింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్క్లబ్లో నెలకొల్పిన గణపతి ప్రత్యేక పూజలు అందుకున్నారు. ప్రతి ఏడూ వినాయకుని నెలకొల్పే అనవాయతి వస్తోంది. అందులో భాగంగానే ఈ ఏడు కూడా వినాయక చవితి రోజు నిజామాబాద్ ప్రెస్క్లబ్లో ఆశీనుడైన విగ్నేశ్వరుని నెలకొల్పారు. బుధవారం రోజు మధ్యాహ్నం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమం లో నిజామాబాద్ ప్రెస్క్లబ్లో ప్రత్యేక భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైట్ల సుబ్బారావు ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు అవినాష్ సుబేదార్




మేఘన సుబేదార్, వైద్య కారుడు గాయకుడు సంతోష్ సుబేదార్ శ్రీ అశోక్ గారు భగవాన్దాస్ గారు భక్తి గీతాలను ఆలపించారు. జర్నలిస్టు ప్రమోద్ తో పాటు అశోక్ సంతోష్ తమ సంగీత వాయిద్యాల భక్తి గీతాలుకు సంగీతం అందించారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ భజన కార్యక్రమం జర్నలిస్టులతో పాటు భక్తులను కట్టుకుంది. బుధవారం రోజు ఆంధ్రజ్యోతి ప్రతినిధి అన్నం ఆంజనేయులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడంతోపాటు ఆంజనేయులు అన్న అన్న ప్రసాద వితరణ కావించారు. భక్తులు జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాను పొంది అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. వినాయక భక్తులను వినాయక గీతాలు భజన కార్యక్రమం అంతగా ఆకట్టుకుంది. భజన బృందాన్ని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామకృష్ణ ఇతర జర్నలిస్టుల ఆధ్వర్యంలో భజన బృందాన్ని శాలువతో సత్కరించారు. నిజామాబాద్ జిల్లా జర్నలిస్టులు అధిక సంఖ్యలో ఈ పూజా కార్యక్రమానికి హాజరయ్యారు.

## వరద నష్టానికి శాశ్వత పరిష్కారం చూపుతాం

**సూర్య కామారెడ్డి టౌన్**



భారీ వర్షాలతో కామారెడ్డి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.. ఇక్కడ జరిగిన నష్టానికి తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తా..' నని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి హామీ ఇచ్చారు. ఇవాళ కామారెడ్డి పట్టణంలోని జీఆర్ కాలనీలో వరద బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితులు వరదలు వచ్చిన తీరుపై సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలు భారీ వర్షాలతో ధ్వంసమయ్యాయన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రాణ నష్టం జరగకుండా చూశారని అభినందించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కామారెడ్డి చాలా చైతన్యవంతమైన ప్రాంతమని అన్నారు. వర దలకు పిల్లల పాఠ్యపుస్తకాలు నానిపోయాయని, కొన్ని చోట్ల కొట్టుకుపోయాయన్నారు. వీరికి అవసరమైన పుస్తకాలు అంద జేయాలని కలెక్టర్ను ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గం తో సమానంగా కామారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా నని అన్నారు. వరదల వల్ల మరణించిన వారి కుటుంబసభ్యు లకు రూ.5 లక్షలు పరిహారం అందజేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం వెంట మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ రాజేశ్చంద్ర తదితరులు పా ల్గొన్నారు. అనంతరం కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో వరదలు, నష్టంపై అధికారులతో సమీక్షా నిర్వహిస్తున్నారు.

## రేపు బాలికల పాఠశాలలో ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరం

**సూర్య ఎల్లారెడ్డి**

అలింకో వారి సౌజన్యంతో జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రం లోని శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత దివ్యాంగ వైకల్య నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి భవిత సెంటర్ నిర్వాహకులు ధ్యాగలి వెంకటేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని (ఎల్లారెడ్డి, నాగిరెడ్డి పేట్, లింగంపేట్, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ ) ఆయా మండలాల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దివ్యాంగ అంగవైకల్యం నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు .ఆయా పాఠశాలల్లో చదువుతున్న 1 నుండి 18 సంత్సరాలు గల దివ్యాంగ, విద్యార్థిని విద్యార్థులను ఇట్టి ఉచిత నిర్ధారణ శిబిరానికి వినియోగించుకోవాలని తెలిపారు. ఉదయం 9 గంటల 30 నిమిషాలకు నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు శిబిరానికి చేరుకోవాలని. ఈ శిబిరానికి వచ్చేటప్పుడు తీసుకరావల్సిన ధ్రువపత్రాలు జిరాక్స్ కాపీలు రెండు పాస్పోర్ట్ గల ఫోటోలు, సదరం సర్టిఫికెట్, యు డి డి కార్డు , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువ పత్రము, ఆధార్ కార్డు తీసుకుని రావాలని తెలియజేశారు, వైకల్యం ఉన్న విద్యార్థిని విద్యార్థులను గుర్తించి వారికి హియరింగ్ మిషన్లు, కాలిపర్స్, ట్రై సైకిల్లు, విల్ చైర్లు మొదలగు ప్రమ పరికరాలను అందజేస్తారని తెలిపారు

## తిరుమల నర్సింగ్ కళాశాలలో ఓనం వేడుకల్లో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య ఇందూర్**



కేరళ రాష్ట్ర మలయాళీ ప్రజల సంస్కృతి, సంప్రదాయానికి'ఓనమ్' పండగ ప్రతీకగా నిలుస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి అన్నారు. డిచ్పల్లి మండలం బర్దీపూర్ శివారులోని తిరుమల నర్సింగ్ అకాడమీలో గురువారం నిర్వహించిన 'ఓనమ్' పండగ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కేరళ రాష్ట్ర యువతీ, యువకులు తమ సంప్రదాయ దుస్తులు ధరించి ఆకర్షణగా నిలిచారు. కేరళ డ్రమ్ వాయిద్యం చాలాసేపు వాహించి కార్యక్రమంలో ఎంతో ఉత్సాహం నింపారు. కేరళ నృత్యం అహుతుల్ని ఎంతగానో అలరించింది. ఉట్టికొట్టే ఆట ఉత్సాహం నింపింది. వామనుడి అవతారంలో పాతాళంలోకి వచ్చిన విష్ణుమూర్తి చేత అణచివేయబడ్డ బలిచక్రవర్తి ఒక కోరిక అడుగుతాడు. బలి చక్రవర్తి కోరిక మేరకు విష్ణుమూర్తి వరమిస్తాడు. ప్రతీ ఏడాది బలి చక్రవర్తి తన ప్రజలను కలుసుకునేందుకు వచ్చేలా వరమిస్తాడు. ఆత్మరూపంలో భూమిపైకి వస్తాడని కేరళీయుల ప్రగాఢ నమ్మకు. ఈ పూరాణ కథను మలయాళీలు ప్రదర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ..కేళల నృత్యం ఎంతగానో ఆకట్టుకుందన్నారు. తాను వైద్యుడినేనని, నర్సింగ్ విద్య అభ్యసిస్తున్న మీకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పారా మెడికల్ విద్యా సంస్థలు ఉండాలని ఎంతో ప్రోత్సహిస్తున్నారని చెప్పారు. కరోనా సమయంలో తిరుమల సంస్థల అధినేత పరమేశ్వర్రెడ్డి ఎంతో సేవ చేశారని, విద్యాదానం చేస్తున్నారని ప్రశంసించారు. తిరుమల నర్సింగ్ అకాడమీ చైర్మన్ డా.పరమేశ్వర్రెడ్డి, కరస్పాండెంట్ పద్మావతి, ప్రిన్సిపల్ డా.ప్రతిభ, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, నర్సయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, నాయకులు శేఖర్ గౌడ్, సాయిరెడ్డి, ధర్మాగౌడ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్ట పరిహారం ఇవ్వాలని సిఎం రేవంత్ రెడ్డి కి రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి వినతి

**సూర్య ఇందూర్**



గత నెల 28న కురిసిన భారీ వర్షాల వల్ల భారీగా వరద నష్టం రూరల్ నియోజకవర్గంలో చాలా నష్టం జరిగిందని త్వరగా నష్ట పరిహారం ఇవ్వాలని కామారెడ్డి కి వచ్చిన సిఎం రేవంత్ రెడ్డి కి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సిఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు 10 రోజుల్లో ఇరిగేషన్, విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, వ్యవసాయశాఖ, రోడ్లు భవన శాఖ అధికారులతో హైదరాబాద్ లో సమావేశం నిర్వహించి, నష్ట పరిహారం ఇస్తామని విలేకరుల సమావేశంలో తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కడడెక్కడ వరద వల్ల నష్టం జరిగిందో వరద భాదితులకు ప్రభుత్వం ఆదుకుంటామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి తెలిపారు.

## సీఎం పర్యటనకు పోలీసులు భారీ బందోబస్తు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలో పంట నష్టం పరిశీలించేందుకు గురువారం విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుండి పోలీసులు లింగంపల్లి ఖుర్దు ప్రాంతం,మోతే ఎలి ప్యాడు దిగే స్థలంలో పోలీసులు భారీ బందోబస్తుగా ఉన్నారు. నల్లమడుగు,ముస్తాపూర్ ప్రాంతంలో భారీ గేట్లు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి సందర్శించే ప్రాంతం వద్ద ప్యాసింజర్ ఆటో ఆగిపోవడంతో పోలీసులు ఆటో తోలుతూ అక్కడి నుంచి పంపించారు. ప్రశాంత వాతావరణంలో ముఖ్యమంత్రి పర్యటన ముగిసింది.

## సీఎం రేవంత్...ప్రెస్ మీట్

**సూర్య కామారెడ్డి టౌన్**



ముఖ్యమంత్రి రేవంత్ ఎగ్జిబిషన్ తర్వాత అన్ని శాఖల సమన్వయ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో అతి భారీ వర్షాల వల్ల ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో జరిగినటువంటి నష్టపరిహారం పైన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సీతక్కతొ కలిసి అన్ని శాఖలు నా నష్టపరిహారం పైన నివేదికలు తయారుచేసి సీతక్క గారి ఆధ్వర్యంలో బాధితులకు సంబంధిత శాఖలకు సంబంధించినటువంటి నష్టపరిహారాన్ని వెంటనే అందించి సహాయం చేయాల్సిందిగా ఆదేశించారు . ఆవేశంలో సీఎంతో పాటు మంత్రులు సీతక్క శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి మోడల్ స్కూల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం..!

**- ప్రిన్సిపాల్ తోట గాంధీ..!**

**ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ తోట గాంధీ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ప్రిన్సిపల్ తోట గాంధీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్ బలవంతరావు లక్ష్మణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**సూర్య బోధన్ రూరల్**



సాలూర గ్రామంలో వ్యవసాయ అధికారులు గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపుకు గురై దెబ్బతిన్న వరి, సోయాబీన్, పంటలను పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నష్టం జరిగిన గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలను సేకరిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి అపర్ణ తెలిపారు. సాలూర గ్రామంలో సుమారు 450 ఎకరాలలో వరి, 900 ఎకరాలలో సోయా పంట దెబ్బతిన్నదని తెలిపారు. పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు ప్రోపి కొలిన్ మందును ఎకరాకు 50 మిల్లీలీటర్ల చొప్పున పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పంట చేలలో నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. పంట నష్టపోయిన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. పంట నష్టం వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందని వ్యవసాయ విస్తరణ అధికారి తెలిపారు. రైతులు అల్లే రమేష్, కేజీ గంగారం, మొగులయ్య, శంకర్, సుభాష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

**సూర్య నిజాంసాగర్**

కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గం లో గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్యమంత్రి తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇటీవల కామారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షాల వల్ల సంభవించిన వరదల కారణంగా దెబ్బతిన్న పంట పొలాలు, భారీ వర్షాలకు తెగిపోయిన రహదారులు, నీట మునిగిన పంట పొలాలు, నీట మునిగిన ప్రాంతాలను ముఖ్యమంత్రి పర్యటించి పరిశీలించి వివరాలను సేకరించి వరద బాధితులకు భరోసా



కల్పించినట్లు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆదుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించి, స్వయంగా చూసి వివరాలను ప్రజలకు, అధికారులకు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీమతి దనసరి సీతక్క , పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు , ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఆదుకుంటామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు.

# గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన సొసైటీ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో 7వ వార్డ్ పరిధిలోనీ డైలీ మార్కెట్లో వెలిసిన విశ్వహిందూ పరిషత్ గణేష్ మండలి, , ముదిరాజ్ సంఘ భవనాల్లో వెలిసిన గణనాథులను గురువారం ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ మత్త మాల ప్రశాంత్ గౌడ్ సందర్శించారు విశ్వహిందూ పరిషత్ గణేష్ మండపంలో జరిగిన అన్నదాన కార్యక్రమంలో





పాల్గొని భక్తులకు తానే స్వయంగా వడ్డించారు, అనంతరం అక్కడి నుండి జై ముదిరాజ్ సంఘం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం విశ్వహిందూ పరిషత్, జై ముదిరాజ్ సంఘం మండపాల సభ్యులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ కు అగల్ దివిటీ రాజేష్, ఆధ్వర్యంలో సభ్యులు శాలువాతో సన్మానించారు, ఆయన వెంట గాదే తిరుపతి, సాయిబాబా, సతీష్, జక్కుల కృష్ణ, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు

**విశ్వహిందూ పరిషత్ గణనాథుని సందర్శించిన బిజెపి నాయకులు**

విశ్వహిందూ పరిషత్ గణేష్ మండపంలో వెలిసిన గణనాథుని బిజెపి నాయకులు బత్తిని దేవేందర్, మర్రి బాలకిషన్, తోపాటు బిజెపి నాయకులు ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని దగ్గరుండి విశ్వహిందూ పరిషత్ మండపం వారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేశారు ఈ కార్యక్రమంలో, , భరత్ , అగల్ దివిటీ రాజేష్, కటికే నారాయణ, సాయిబాబా, సతీష్, సాయిలు, కుక్కల కిష్టయ్య, జక్కుల కృష్ణ ,ప్రమోద్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరుతున్న గణనాధులు

**సూర్య రెంజల్**



తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా ఉదయం- సాయంత్రం వేళలో పూజా కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని నీలా సాటాపూర్, బోర్గం, దూపల్లి, కూనేపల్లి, దండిగుట్ట, గ్రామాలలో సర్వజనిక్ మరియు కాలనీలలో ఏర్పాటు చేసిన టువంటి గణేష్ నిమజ్జన శోభాయాత్రలను శోభయామానంగా చేపట్టారు. దండిగుట్ట లోని సేవాలాల్ గుడిలో ప్రతిష్టాపించిన గణేష్ వద్ద లడ్డు వేలం పాట 45 వేల రూపాయలకు మోతిలాల్ నాయక్ దక్కించుకున్నారు. గంగమ్మ గుడికి గణనాథులు చేరుకున్నారు. విగ్రహాలు మండపాలను వదిలి వెళ్లడంతో తిరిగి మళ్లీ రావయ్య అంటూ గణనాథుని వేడుకున్నారు. డీజే చెప్పుల మధ్య యువతి, యువకులు, చిన్నారులు, కోలాటలు సాంస్కృతిక ప్రదర్శనలు మధ్య గణనాథుని సాగనంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు ,యువతీ, యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

# బీసీ వసతి గృహంలో ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్ఠించిన మహాగణపతి విగ్రహాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ వెల్ఫేర్ అధికారిని సునీత ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులు భక్తి పాటలు పాడుతూ నిమజ్జన యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి బాలుర వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి అద్దం పట్టిన ముస్లిం సోదరులు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా, లింగాపూర్ 11th వార్డు మైనారిటీ ముస్లిం సోదరులు గణేష్ శోభాయాత్ర (నిమజ్జనం) జరుగుతుంది అని తెలిసి ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు , హిందూ , ముస్లిం అనే బేధం లేకుండా MD. షానూర్, MD. యూనిస్,MD. షారుక్, సలీం , నబీ,సాజిద్ , మోసిన్ , నావెద్, ఆరీఫ్ అన్నదానం 5 ఇయర్స్ నుండి నిర్వహిస్తునారు. ఇలా అందరం ప్రతి పండుగలు కలిసి మెలిసి జరుపుకోవాలి అని ముస్లిం సోదరుడు MD. షానూర్ అభిప్రాయం తెలిపారు, వీరిని లింగాపూర్ ప్రజలు అభినందించారు.

# యువ డాక్టర్ తండ్రికి ఐదు లక్షల ప్రోస్టింగ్ అందజేత

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం కేంద్రానికి చెందిన యువ డాక్టర్ ఇటీవల భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో గోడకూలి మరణించిన సంగతి తెలిసిందే. గురువారం సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి పర్యటన సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రోటీన్ ను తన తండ్రికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న అని తెలిపారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఇన్చార్జ్ మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ. మంత్రులు జిల్లా కలెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

# విలేకరుల విన్నపం ..

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి ప్రెస్ క్లబ్ తరఫున సంబంధిత సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి పాత్రికేయుల యొక్క సమస్యల పైన , మరియు అక్రిడేషన్ విషయంలో మరియు విలేకరులకు కేటాయించిన నివాస స్థలాల పైన కానీ జర్నలిస్ట్ కాలనీ యొక్క సమస్యల పైన గాని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి కామారెడ్డి ప్రెస్ క్లబ్ తరఫున మెమోరాండం సమర్పించడం జరిగింది

# ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే కమ్యూనిస్టులను అరెస్టులు చేయడమా

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా సీఎం పర్యటనలో భాగంగా ముందస్తుగా సిపిఐ .సిపిఎం ఎం సి పి . టిఆర్ఎస్. నాయకులను అరెస్టు చేయడం సరేఏంది కాదని ఎన్నికల ముందు ఇతర సమావేశాల్లో కమ్యూనిస్టులు లేనిది మేము లేదని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు రేవంత్ రెడ్డి కామారెడ్డి రాక ముందుగా కమ్యూనిస్టు నాయకులను ముందస్తుగా ఉదయము 6:00 నుండి అరెస్టులను చేసి కామారెడ్డి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందని సిపిఐ సిపిఎం ఎన్సిపిఐ బి ఆర్ఎస్ నాయకులు అన్నారు. అరెస్ట్ కార్యక్రమంలో సిపిఐ సిపిఎం ఎం సిపిఐ బి ఆర్ఎస్ జివిఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సరైనది కాదని ఎన్నికల సమయంలో వామపక్ష పార్టీలు కలుపుకొని కామారెడ్డి ప్రాంతంలో ఎన్నికల సమయంలో కమ్యూనిస్టులు కాంగ్రెస్ పార్టీ మిత్రులు ఇంటి మనుషులన్న సీఎం రేవంత్ రెడ్డి గారు రాక సందర్భంగా కామారెడ్డిలో ఉదయం 6 గంటల నుండి అరెస్టు చేయడం సరైంది కాదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో ఆలోచన చేయాలని వారన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్ సిపి జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజ్. సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకట్ గౌడ్. మీ మోతి రామ్ నాయక్ ఎన్ సి పి ఐ జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘ నాయకుడు వినోద్ నాయక్ బి ఆర్ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర నాయకులను బాధితులను అరెస్టు చేయడం సరైనది కాదని వారన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలో సంభవించిన వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన నిమిత్తం హెలికాప్టర్ ద్వారా ఎర్రపహాడ్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ కు 12:59 ని. లకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ఆయన వెంట మంత్రి వర్యులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, , మహేష్ కుమార్ గౌడ్ హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన జిల్లా సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవగాంధీ హన్మంతు, జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హెలికాప్టర్ దిగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్సంఘ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ పూల బొకే ఇచ్చి స్వాగతం పలికారు.



# భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## -ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా

**సూర్య,లింగంపేట్**

భారీ వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి భరోసా కల్పించారు.ఆయన గురువారం లింగంపేట్ మండలంలోని వరదల వల్ల నష్టపోయిన పంట పొలాలు, దెబ్బతిన్న రోడ్లు, చెరువులు, కుంటలు పరిశీలించడానికి లింగంపేట్ మండలానికి వచ్చి లింగంపల్లి ఖుర్ద్ ప్రాంతంలో కేకే వై రోడ్డు పైన ఉన్న బ్రిడ్జి కొట్టుకపోవడంతో పరిశీలించారు.వర్షాల కారణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో లింగంపేట్ మండలంలో వివిధ గ్రామాల్లో చెరువులు కుంటలు ఆర్అండ్బి రోడ్లు, కొట్టుకుపోయి,ఇండ్లు కూలిపోయి భారీ నష్టం వాటిల్లడంతో అధికారులు ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 100 సంవత్సరాలలో ఇంత అధిక వర్షం ఎప్పుడు రాలేదన్నారు. నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం చేయగలిగిన సహకారం అంతా చేస్తుందన్నారు.వరదల



సమయంలో రాత్రి బవుల్లు శ్రమించి ప్రజలను రక్షించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు కృషి అభినందనీయమన్నారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎలిఫ్యాడ్లో మోతె ప్రాంతంలో ఉన్న మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి స్థలంలో ల్యాండ్ అయి అక్కడి నుంచి ఎయిర్ బస్సులో పంట పొలాలను పరిశీలించుకుంటు లింగంపల్లి ఖుర్ద్ ప్రాంతానికి వచ్చి బ్రిడ్జిని పరిశీలించారు.భారీ బందోబస్తు మధ్య రేవంత్ రెడ్డి పర్యటన జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ,(సీతక్క) పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్రావు, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి, జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్,జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి,గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, చైర్మన్ ఎంపీడీవో నరేష్,తహసీల్దార్ సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్, శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్,మాజీ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి,ఎల్లారెడ్డి ఏఎంసి చైర్మన్ రజిత వెంకటరామిరెడ్డి, ఎల్లారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం,నియోజకవర్గ మైనార్టీ చైర్మన్ కారంగుల సుజిత్,ఏఎంసి వైస్ చైర్మన్ జొన్నల రాజు,ఎల్లారెడ్డి ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ సిద్ధ రాంరెడ్డి,ఎయుఎఫ్ మండల అధ్యక్షుడు నగేష్, కాంగ్రెస్ నాయకులు మోహిద్,8 మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, మండలంలోని వివిధ గ్రామాల పాల్గొన్నారు.

# యుద్ధప్రాతిపదికన సౌకర్యాల పునరుద్ధరణ జరగాలి

**- అధికారులకు కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశం**

**-వరద తాకిడికి కొట్టుకుపోయిన రోడ్లు, కూలిన వంతెనల పరిశీలన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇటీవల జిల్లాలో ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిన ప్రాంతాలను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. ఇందల్వాయి – భీంగల్ ప్రధాన మార్గంలో ధర్పల్లి మండలం పాటితండా వద్ద వరద ప్రవాహానికి దెబ్బతిన్న వంతెనను పరిశీలించారు. అదేవిధంగా సిరికొండ మండలం కొండూర్ శివారులో వరద తాకిడి వల్ల దాదాపు కిలోమీటరు వరకు పెద్ద ఎత్తున దెబ్బతిన్న బీ.టీ రోడ్డును, కూలిన హైలెవెల్ బ్రిడ్జి, చెక్ డ్యాంలను పరిశీలించారు. నీట మునిగిన పంటలు, కూలిన విద్యుత్ స్తంభాలు, తెగిపడిన కరెంటు తీగలు, ఇసుక మేటలు వేసిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. గ్రామానికి వెళ్ళే ప్రధాన రహదారి కొట్టుకుపోయి, బ్రిడ్జి కూలిపోవడంతో ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున ఈ మార్గం గుండా వాహనాల రాకపోకలు కొనసాగకుండా కట్టడి చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. తక్షణమే చేపట్టాల్సిన పనుల జాబితాలో కొండూరు రోడ్డు మార్గాన్ని చేర్చి, వెంటనే సౌకర్యాల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వంటి వసతులను సాధ్యమైనంత త్వరగా తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చొరవ చూపాలన్నారు. తాత్కాలిక ప్రాతిపదికన తక్షణమే చేపట్టాల్సిన పనులను, శాశ్వత ప్రాతిపదికన జరిపించాల్సిన పనులను వేర్వేరుగా విభజించుకుని ప్రాధాన్యతా క్రమంలో వాటిని చేపట్టేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. అనంతరం పెద్దవాల్గోట్ గ్రామంలో కొనసాగుతున్న రోడ్డు పునరుద్ధరణ పనులను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, వంతెనల వల్ల ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్నందున అధికారులు, సిబ్బంది అందరూ కూడా నిరంతరం అప్రమ



త్తంగా ఉండి ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. స్థానిక రైతులు, ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ, వరద నష్టంపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని అన్నారు. విద్యుత్, రవాణా, మంచినీటి సరఫరా వంటి వసతులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ వెంట పంచాయతీరాజ్ ఈ.ఈ శంకర్ నాయక్, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసిల్దార్ రవీందర్ రావు, ఆర్ అండ్ బీ ఏ.ఈ గంగాధర్ తదితరులు ఉన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి - ఆర్డీఓలు, తహసీల్దార్లతో వీ.సీ ద్వారా సమీక్ష జరిపిన కలెక్టర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట ఆర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. గురువారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీఓలు, తహసీల్దార్లతో భూభారతి పై సమీక్ష నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణ అయితే, అందుకు గల కారణాలు



స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, వెంటవెంటనే నోటీసులు జారీ చేస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని ఆదేశించారు. కాగా, హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించాలని తహసీల్దార్లకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు కూలిపోయిన, పశు సంపద కోల్పోయిన బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం కింద వెంటనే పరిహారం అందేలా చూడాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న వారందరూ దరఖాస్తు చేసుకునేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఏకమొత్తంలో 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని అన్నారు. ఈ పథకం కింద వచ్చే దరఖాస్తులను విచారణ చేసి త్వరితగతిన ఆర్డీవో లకు పంపించాలని తహసీల్దార్లకు సూచించారు. కాగా, గ్రామ పాలన అధికారులుగా ఎంపికైన వారు నియామక పత్రాల కోసం ప్రత్యేక బస్సులలో సకాలంలో హైదరాబాద్ హైటెక్స్ చేరుకునేలా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిజ్ఞాన్ మాల్వియా, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, అన్ని మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య- బిక్కనూర్**

వినాయక నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మండ ల కేంద్రంలోని స్థానిక యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద ప్రతిష్టి ంచిన వినాయక విగ్రహం వద్ద గురువారం యూత్ క్లబ్ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఉన్న చమన్ ప్రాంతంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమానికి పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు పెద్దబచ్చుగారి నరసింహారెడ్డి, గంగల భూమయ్య, సామల భరత్ కుమార్, తాటిపాముల లింబాద్రి, జనార్ధన్ రెడ్డి, తాటిపాముల విజయ్ కుమార్ గౌడ్, నర్మాల రామచంద్రం, అందే దయాకర్ రెడ్డి,రాకేష్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## డీజే బాక్స్ లను సీజ్ చేసిన పోలీసులు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బాగెర్తిపల్లి, అయ్య వారిపల్లి గ్రామాలలో గురువారం వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసు నిబంధనలకు విరుద్ధంగా డీజే బాక్స్ లను ఉపయోగించ డంతో ఆయా గ్రామస్తుల ఫిర్యాదు మేరకు డీజే బాక్స్ లను సీజ్ చేసి వాటి యజమానులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అధిక మోతాదులో ధ్వని కాలు ష్యానికి కారణమైన డీజే బాక్స్ ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. పోలీస్ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవ హరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ప్రతి వినాయక మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఉమామహేశ్వర గణేష్ మండలి ఆధ్వర్యంలో మహ అన్నదానం కార్యక్రమం నిర్వహణ

**సూర్య,బీర్కూర్**

బీర్కూరు మండల కేంద్రంలోని ఉమా మహేశ్వర (గాండ్ల సంఘం) గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం నుండి భక్తులు కోలాటాలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు. తొమ్మిది రోజులు గణనాథుడికి పూజలు నిర్వహించి చివరి రోజులో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గణేష్ మండలి కమిటీ అధ్యక్షుడు సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల సంఘం అధ్యక్షులు సంతోష్, కార్యదర్శి శ్రీకాంత్, లక్ష్మణ్,రమేష్, అశోక్, శ్రీధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో లక్ష్మీ గణపతి హోమం ఘనంగా

**సూర్య బాన్సువాడ.**

బాన్సువాడ నియోజకవర్గంకోటగిరి మండల కేంద్రంలో సార్వజనిక్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం శ్రీ లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. వేదపండితులు రాజు మహారాజు సారథ్యంలోని మంత్రోచ్చారణల మధ్య హోమం వైభవంగా జరిగింది.వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగుండాలని ఆకాంక్షిస్తూ హోమం నిర్వహించారు.ఈ సందర్భంగా టీఆర్ఎస్ మండల నాయకులు తెల్ల అక్షర రవికుమార్ దంపతులు,మాశెట్టి విట్టల్ దంపతులు,నూకల రమేష్ దంపతులు, పొమ్మడి శివ దంపతులు, మంగల్ శంకర్ దంపతులు హోమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.హోమం, అన్నదాన కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన రవికుమార్ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు .కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, ఉత్సవ కమిటీ సభ్యులు అరుణ్ గౌడ్, నాగరాజు, పనింద్ర, సాయి, మనోజ్ గౌడ్, జలంధర్, అభిషేక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు

**సూర్య రెంజల్**

మండలంలోని దండిగుట్ట, బోర్గం, నీలా, కునేపల్లి, బాగేపల్లి తో పాటు ఆయా గ్రామాలలో గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. గురువారం వినాయక శరన్నవరాత్రుల్లో భాగంగా తొ మ్మిది రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గంగమ్మ ఒడికి లంబోదరుడిన తరలించేందుకై శోభయాత్రలను శోభయామనంగా తయారుచేసి రథాలలో శోభయాత్రను కొనసాగిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, డప్పు చప్పుళ్ళు, డీజేల శబ్దాల మధ్య నృత్య ప్రదర్శనలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతీ, యువకులు చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవము

**సూర్య రెంజల్**

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నీలా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అధ్యక్షతన పాఠశాలలోని ఉపాధ్యాయులకు సిరాజుద్దీన్ కు పూలమాల, శాలువులతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు లేనిదే విద్య బోధన లేదని అన్నారు.